దసరా శుభాకాంక్షలు



హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ కార్యదర్శి జీ.ఎన్.కేశవ్, నాయకులు శ్రీరాములు, యాదగిరి తదితరులు - రాంనగర్, ఆంధ్రజ్యోతి



దసరా సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను సన్మానించిన బీఆర్ఎస్ నేతలు జివై గిరి, ఆకుల శ్రీనివాస్, ప్రభుషా తదితరులు - చిక్కడపల్లి, ఆంధ్రజ్యోతి



బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు శివముదిరాజ్, పి. శ్రీధర్‌చారి, ముచ్చకుర్తి ప్రభాకర్, సదా, కిరణ్‌లు కలిసి ఆయనకు పూలబొకే అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. - ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి



బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహను ముషీరాబాద్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, వల్లాల శ్రీనివాస్‌యాదవ్‌లు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. - ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి



అడిషనల్ డీసీపీ నర్సయ్యను ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు పూసగోరక్‌నాథ్ తదితరులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. - ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి



కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డిని పార్టీ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ దసరా సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మాలమహానాడు అధ్యక్షుడు బి.శ్రీనివాస్, తిలక్‌నగర్ బస్తీ కమిటీ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. - నల్లకుంట, ఆంధ్రజ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

● ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్



ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు మసూద్, జఫీర్ ఉద్దీన్, అల్లాఉద్దీన్

ముషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నదని ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం భోలక్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మసూద్ ఆధ్వర్యం లో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌ను కలిసి భోలక్‌పూర్ సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించాలని కోరుతూ సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

సదర్ ఉత్సవాలకు రూ.10కోట్లు మంజూరు చేయాలి

ముషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : యాదవ కులస్థులు భక్తిశ్రద్ధలతో రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్‌లో నిర్వహించే సదర్ ఉత్సవాలకు ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరు చేయాలని తెలంగాణ సదర్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల హరిబాబుయాదవ్ కోరారు. శనివారం బీఆర్ఎస్ ముషీరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎడ్ల హరిబాబు యాదవ్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముషీరాబాద్ భోలక్‌పూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు బాలరాజుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నాయకులు శ్రీధర్, నవీన్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు సదా, సంతోష్ పాల్గొన్నారు.

మనోవిహారి కవితా సంపుటి ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ అనువాద రచయిత కస్తూరి రాజశేఖర్ రచించిన మనోవిహారి కవితాసంపుటి ఆవిష్కరణ శనివారం రాత్రి త్యాగరాయగానసభలో జరిగింది. ఎస్‌బీహెచ్ పూర్వ సీజీఎం సి. దినకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించి మాట్లాడారు. రెండున్నర దశాబ్దాలుగా అనువాద రంగంలో తనదైన శైలిలో అందరికి అర్థమయ్యే విధంగా రచనలు అనువదించి పాఠకుల మన్ననలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు సి. మోహన్, వెంకటకృష్ణ మూర్తి, నాగేశ్వరరావు, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాట కచేరి గ్రంథ అంకితోత్సవం



రమణాచారి దంపతులను సన్మానిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిమ్మపూడి శ్రీరామమూర్తి రచించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇటీవల ఆవిష్కరించిన మాట కచేరి గ్రంథం అంకితోత్సవ సభ త్యాగరాయగానసభలో శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి దంపతులకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా గ్రంథాన్ని అంకితమిచ్చి మాట్లాడారు. మనుషులకు దైవభక్తి, దేశభక్తి దేహభక్తి ఉండాలన్నారు. తొలుత స్వర రసాంజలి శీర్షికతో నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. కార్యక్రమంలో ప్రముఖులు అనంతపద్మనాభరావు, అరుణ, మధుమోహన్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): వరల్డ్ టీచర్స్‌డే సందర్భంగా వరల్డ్ బెస్ట్ టీచర్ ఇంటర్నేషనల్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ స్థాపక అధ్యక్షుడు డా. ఇఎస్ఎస్ నారాయణ మాస్టారు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాబోధనలతో పాటు ఇతర విభాగాల్లో శిక్షణనిచ్చే టీచర్లు కూడా ఈ అవార్డులకు ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని ఇతర వివరాలకు 9652347207 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



ముషీరాబాద్ కమలానెహ్రూనగర్‌లో దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో అందరిని ఆకట్టుకున్న బ్యాండ్ బృందం విన్యాసాలు



భోలక్‌పూర్ రంగానగర్‌లో దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు



అమ్మవారి చీరల వేలంపాటలో పాల్గొన్న మహిళలు, బస్తీనాయకులు

భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు, నిమజ్జనం

ముషీరాబాద్, అక్టోబర్ 4(ఆంధ్రజ్యోతి) : భక్తుల పూజలు అందుకున్న దుర్గామాతను ఉత్సవ నిర్వాహకులు అలంకరణలో కళాకారుల ప్రదర్శనలతో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ముషీరాబాద్ డివిజన్ కమలానెహ్రూనగర్, పార్శిగుట్టలో ఏర్పాటు చేసిన దుర్గామాతను నిమజ్జనానికి తరలించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, బౌద్ధనగర్ కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, ముషీరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరుణ్, సత్యనారాయణ బాబు, బల్వంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు. భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన ఊరేగింపుకు హాజరైన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, పార్టీ సీనియర్ నాయకుడు బింగి నవీన్, డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు ఉమాకాంత్, వెంకటేష్, సుమన్, భీమ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బ్యాండ్ విన్యాసాలు

ముషీరాబాద్‌లో ప్రజావెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఈ ఊరేగింపుకు పూణె నుండి 50 మందితో కూడిన ప్రత్యేక బ్యాండ్ బృందాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బ్యాండ్ బృందం విన్యాసాలు, డప్పుల దరువులు అందరిని ఆకట్టుకున్నాయి.

అరుంధతినగర్‌లో..

చిక్కడపల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాంధీనగర్ డివిజన్ అరుంధతీనగర్ బస్తీలో తొమ్మిది రోజులపాటు ఘనంగా జరిగాయి. అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను వేలం వేశారు. మహిళలు వేలంలో పాల్గొని చీరలను దక్కించుకున్నారు. బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్, ఉమేష్, అశోక్, సతీష్‌కుమార్, కైలాష్, శ్రీకాంత్, పవన్‌కుమార్, విశాల్, సాయికుమార్, రోహిణి, శశాంక్, అభిలాష్‌యాదవ్, ఇంద్రతేజ, చంద్రతేజ పాల్గొన్నారు.

చిక్కడపల్లి వివేక్‌నగర్‌లో..

చిక్కడపల్లి : గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం నిమజ్జన కార్యక్రమం సంప్రదాయ పద్ధతుల్లో అత్యంత వైభవంగా జరిగింది. శనివారం రాత్రి ఆలయం నుంచి మొదలైన అమ్మవారి నిమజ్జన ఊరేగింపును భజంత్రీలతో చిక్కడపల్లి యూనియన్ బ్యాంక్ వరకు తీసుకువచ్చారు.

దీపాలతో మహిళల శోభాయాత్ర

ఊరేగింపులో వివేక్‌నగర్ వాసులు, మహిళలు, పిల్లలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దారిపొడవునా ఇళ్ల నుంచి ప్రజలు బయటకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి హారతి ఇచ్చి ప్రసాదాలను స్వీకరించారు. ఊరేగింపు ముగిసిన అనంతరం అమ్మవారి నిమజ్జనం కోసం భక్తులు ట్యాంక్‌బండ్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భవాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు టి. గోపాల్, డా. నరేష్‌గౌడ్, దోనేటి సత్యం పాల్గొన్నారు.



దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు క్రేన్‌లో ఉంచిన దృశ్యం



ముషీరాబాద్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ హేమలత



కవాడిగూడ ఉండికోట వద్ద జైభరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కమిటీ సభ్యులు



చిక్కడపల్లిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్



భోలక్‌పూర్ ఇందిరానగర్‌లో దుర్గామాతకు పూజలు చేసిన ఎంఆర్ఎస్ ముషీరాబాద్ ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్, నాయకులు సంగపాక భాస్కర్, నర్సింగ్‌రావు, దశరత్



అమ్మవారికి హారతులు ఇస్తున్న మహిళలు

అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

● దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఎంఎండి కృష్ణవేణి



ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్న ఈవో అంజనారెడ్డి

బర్కత్‌పుర, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని దేవాదాయ, ధర్మాదాయశాఖ అడిషనల్ కమిషనర్ ఎంఎండి కృష్ణవేణి అన్నారు. శనివారం కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం దేవాదాయ, ధర్మాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో రాణించినప్పుడే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారని ఆమె అన్నారు. విద్యార్థులు అన్ని విషయాలపైన అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని ఆమె అన్నారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ కె. వినోద్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరిట్ అవార్డులను ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. ఈవో ఎస్. అంజనారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో 543 మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి రూ.10,28,800 మెరిట్ అవార్డులను ప్రదానం చేశామని ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అమ్మవారి చీరల వేలం

ముషీరాబాద్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముషీరాబాద్ మహంకాళి అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను ఆలయ ప్రాంగణంలో శనివారం వేలం వేశారు. దేవాదాయశాఖ ఈవో, మహేందర్‌కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేలం పాటలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి చీరలు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు వై. చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు గడ్డం నాగభూషణంగౌడ్, జనిగె శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పోటీ చేయాలి

రాంనగర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులుగా పెద్దఎత్తున యువత పోటీచేయాలని తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజులు బకాయిలు చెల్లించలేక స్కాలర్‌షిప్ ఇవ్వలేక 14లక్షల మంది విద్యార్థుల ఆర్తనాదాలు ప్రభుత్వానికి తెలియజేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దఎత్తున యువత పాల్గొనాలని కోరారు. తద్వారా అధికార పార్టీ ప్రభుత్వానికి సమాధానం చెప్పేలాగా మొదటి వరుసలో అభ్యర్థులుగా యువత పోటీ చేయాలని ఆయన కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వేమరాజు విజయకుమార్ తదితరులు

సంగీత నృత్యపోటీల పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో 50వ అఖిల భారత సంగీత నృత్యపోటీలు నవంబర్‌లో వైభవంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణిలు తెలిపారు. శనివారం చిక్కడపల్లిలోని సమితి కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు టి. వసుంధర, పోటీల నిర్వాహక సంఘం సభ్యులు రజత్ ఆకుల, కామిశెట్టి గోదాలక్ష్మి, డా. ఇందిరా హేమలతో కలిసి ఆవిష్కరించారు. విజయ్‌కుమార్, సుధామాల, మధుమతి మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల వారు వివరాలకు 9490792286, 9900292348 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

4 నుంచి 12 వరకు మానసిక ఆరోగ్య నవోత్సవాలు



నవోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి తదితరులు

రాంనగర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : మానసిక ఆరోగ్య అవగాహన నవోత్సవాలను లయన్స్ క్లబ్ 320ఎ, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4 నుం చి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం సుందరయ్యపార్కులో ఈ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను సూచించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. మానసిక ఆరోగ్యం బాగుంటేనే దేశాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకుపైగా ప్రజలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ప్రతి ఏడుగురిలో ఒకరికి ఈ సమస్య ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) వెల్లడించిందన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ పి.రమేష్ చంద్రబాబు, లియో చైర్మన్ జి.కృష్ణవేణి, సుందరయ్య పార్కు వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ నిరంజన్‌రెడ్డి, లయన్ జి.లక్ష్మి, జయశ్రీ, శైలజ, ఉషశ్రీ, డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ



తెలంగాణ బాలోత్సవం జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కే.వీ.రమణాచారి తదితరులు

రాంనగర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ బాలోత్సవం 5వ పిల్లల జాతర 2025 నవంబర్ 6,7వ తేదీల్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కే.వీ.రమణాచారి తెలిపారు. జాతర పోస్టర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం తెలంగాణ బాలోత్సవం 5వ పిల్లల జాతర కార్యక్రమ నిర్వాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పిల్లల జాతరలో 24 ఈవెంట్లుగా 24 వేదికలపై విద్యార్థులకు పోటీలు ఉంటాయని తెలిపారు. సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్‌గా విభజించి వారి ఆసక్తికి తగిన అంశాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల ప్రతిభా నైపుణ్యతలను వెలికితీయడానికి, విద్యార్థుల భవిష్యత్తుపై ఆసక్తిని రేకెత్తించడానికి దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా బాలోత్సవం పిల్లల జాతర కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కే.వీ.రమణాచారి, చీఫ్ ప్యాట్రన్స్ జస్టిస్ జి.రాధారాణి, అశోక్‌తేజ, ఏనుగు నరసింహారెడ్డి, ఎం.డి.రియాజ్‌లతో పాటు 90 మందితో కమిటీలు ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి సోమయ్య, అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సుజావతి, మహేష్ దుర్గే, జె.వెంకన్న పాల్గొన్నారు.

నవంబర్ 16న కరాటే చాంపియన్ షిప్ పోటీలు



నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహ్మద్‌అలీ రఫత్, గోపాల్‌రెడ్డి తదితరులు

బర్కత్‌పుర, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 16న యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో 20వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం కాచిగూడలోని అకాడమీ కార్యాలయంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మహ్మద్‌అలీ రఫత్, సీనియర్ న్యాయవాది అశోక్ ఆనంద్‌కుమార్, ఎక్సైజ్ రిటైర్డ్ టీసీ వివేకానందరెడ్డి తదితరులతో కలిసి పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ద్వారా పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చునని వారు అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదల్చిన వారు 9494112424 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని డాక్టర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎన్ గంగాధర్, హరికృష్ణ, వెంకట్, అమృతారెడ్డి పాల్గొన్నారు.

42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి



ఎంపీ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కుమారస్వామి

బర్కత్‌పుర, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42శాతం రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించాలని ఇందుకోసం బీజేపీ ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

21న వేంకటేశ్వరాలయంలో ఓపెన్ టెండర్

చిక్కడపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆల యం ఆధ్వర్యంలో ఈనెల 21న ఓపెన్ టెండర్లు పిలుస్తున్నట్లు ఆలయ ఈవో కురుమ రామాంజనేయులు తెలిపారు. కొబ్బరి ముక్కలు సేకరించుకొను హక్కు, షాపు కిరాయికి లీజు ఇవ్వడం, సెక్యూరిటీ సిబ్బంది సరఫరా, షామియానా, పందిరి, క్యూలైన్ల ఏర్పాటు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, కూరగాయల సరఫరా, ప్రసాదం ప్యాకింగ్ కవర్ల సరఫరా వంటి అంశాలపై ఓపెన్ టెండర్ పిలవడం జరుగుతుందన్నారు.

ఆర్యవైశ్యుల దసరా సమ్మేళనం

గోల్నాక, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : అంబర్‌పేట నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్‌లోని గోవింద్‌నగర్‌లో గల అశోకా ఫంక్షన్ హాల్‌లో దసరా సమ్మేళనం జరిగింది. నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా ఈ దసరా సమ్మేళనానికి తరలి వచ్చారు. సమ్మేళనంలో ఆర్యవైశ్యులు ఒకరికి ఒకరు కలుసుకొని హాలయ్ బలయ్ చేసుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక చైర్మన్ కొర్తివాడ రాంచందర్‌గుప్తా, అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తాల అధ్యక్షతన ఈ దసరా సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ప్రతియేట దసరా సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జైనశ్రీనివాస్‌గుప్తా, కోశాధికారి వాసుగుప్తా, వెంకటేష్‌గుప్తా, ఎస్.పాండుగుప్తా, ఎం.సత్యనారాయణగుప్తా, ఎం.రమేష్, బి.రాజుగుప్తా, బి.శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కవాడిగూడ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మహమ్మద్ ఖలీల్(38) అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. గాంధీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిస్సింగ్ అయిన ఖలీల్ వైట్ స్ట్రెప్ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి ఉన్నారు. ఆయన గురించి ఏమైనా వివరాలు తెలిసిన వారు వెంటనే 8712660143 ఫోన్ నెంబర్‌లో సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోస్‌కిరణ్ తెలిపారు.

కానిస్టేబుల్‌పై దురుసుగా వ్యవహరించిన ముగ్గురి అరెస్టు, రిమాండ్

బర్కత్‌పుర, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : పోలీస్ కానిస్టేబుల్ విధులను అడ్డుకుని తాగిన మైకంలో ఇష్టానుసారంగా వ్యవహరించిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ పీఎస్ ఎస్ఐ కృష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన త్రిజిత్(24), కర్ణాటక రాష్ట్రానికి చెందిన టి. లక్ష్మణ్(24), లావు(31) ముగ్గురు స్నేహితులు చెప్పల్‌బజార్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 1వ తేదీన చెప్పల్‌బజార్‌లో విధులు నిర్వహిస్తున్న కాచిగూడ పీఎస్‌కు చెందిన కానిస్టేబుల్‌పై తాగిన మైకంలో దురుసుగా వ్యవహరించి విధులను అడ్డుకున్నారు. దీనితో కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ఆ ముగ్గురి పై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ల్యాప్‌ట్యాప్ బ్యాగ్‌ను తస్కరించిన దొంగలు

రైలు ప్రయాణికురాలి ల్యాప్‌ట్యాప్ బ్యాగ్‌ను దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మెహిదీపట్నానికి చెందిన రాకెన్‌రోజ్ బెంగళూర్ వెళ్లడానికి శనివారం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చింది. ఉదయం 5.30గంటలకు రెండవ ప్లాట్‌ఫారంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. ల్యాప్‌ట్యాప్ ఉన్న బ్యాగ్ ప్లాట్‌ఫారంపై మరిచిపోయింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి తెలిపింది. వారు ప్లాట్‌ఫారం వద్దకు వెళ్లి చూడగా బ్యాగ్ కనిపించలేదు. దానిలో ల్యాప్‌ట్యాప్, పాస్‌పోర్టు వివిధ పత్రాలు ఉన్నాయి. బాధితురాలి సోదరి శరన్‌రోజ్ కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.